# గజదొంగ

## జయంతి శ్రీరామమూర్తి

కాశ్మీరు మెయిలులో అడుగుపెట్టినప్పటి నుంచీ నా మనస్సు మనస్సులా లేదు. నాలుగు రోజుల క్రితమే రిజర్వు చేయించుకున్నా, పై బెర్తే నాకిచ్చిన రైల్వేవాళ్ల మీద పట్టరాని కోపం కలిగింది. వాదించి క్రింది బెర్తు సంపాదించుకోవాలనుకున్నాను గాని, భార్యా పిల్లలతో వచ్చిన తోటి ప్రయాణీకుని పైకి ఎక్కించడం బాగుండదని మానేసేను. ఇంతలో ఆయనా, ఆవిడా కలిసి రెండు బెర్తులమీదా పరుపులూ అవీ పరచివేశారు. పిల్లవాళ్లు ముగ్గురూ అదే పనిగా అల్లరి చేస్తున్నారు. ఆమె వాళ్లని వదిలేసి తలలో పూలచెండు ముడుచుకునే ముస్తాబులో మునిగివుంది. ఎడమచేతిలో అద్దం పట్టుకుని, కుడిచేత్తో వయ్యారంగా సిగ సర్దుకుంటూ, ముఖం అటూ యిటూ త్రిప్పుకుని తన అందానికి తానే ముగ్ధురాలవుతోందా అనిపిస్తోంది. ఆయన న్యూసు పేపరులో తలదూర్చి ప్రపంచాన్నే మరచిపోయినట్లు కనిపిస్తున్నాడు. ఇక, నేనెక్కడ చూస్తున్నానో వేరే చెప్పాలా? ఆమె కేవలం అందగత్తె అని చెప్పడం ఆమెకు తీరని అపచారం చెయ్యడమవుతుంది. స్వర్గలోకంలో మనుషులుంటారో, వుండరో తెలియదుగాని, మానవలోకంలో దేవతలుంటారని తెలుసుకున్నాను. ఆమె కళ్ళకి పెట్టుకున్న కాజల్ గాని, మురువుగా చుట్టుకున్న సిగ తీరుగాని, ముచ్చటగా కత్తిరించుకున్న జంపరు మెడగాని - ఏం చూసినా ఆవిడ సౌందర్యోపాసకురాలు అని చెప్పి తీరుతాయి.

ఉన్నట్లుండి రైలు కదిలింది. పిల్లవాళ్లు కిటికీలోంచి బయటకు తొంగిచూస్తూ తల్లినేదో అడుగుతున్నారు. ఆవిడ వాళ్లని నవ్విస్తూ తాను నవ్వుతోంది. అలా నవ్వినప్పుడు ఆమె పలువరస సూర్యకాంతిలోని అద్దంలా తళతళా మెరుస్తోంది. రైలు స్పీడు అందుకుంది. ఇంక మౌనం పట్టలేక "భాయీసాబ్! ఎంతవరకూ మీ ప్రయాణం?" అన్నాను. ఆయన ఒకసారి పైకి చూచి, "శ్రీనగర్" అన్నాడు ముభావంగా. మళ్ళీ ఏమీ ఎరగనట్లు పేపరు ప్రపంచంలో మునిగిపోయాడు.

కాస్సేపటికి వాళ్లంతా భోజనానికి తయారయ్యేరు. తెచ్చుకున్న క్యారియరు తీసి ఆయన నన్నూ దిగి రమ్మన్నాడు. నేను ముందు బెట్టుసరి చేసినా కడకు దిగి రాక తప్పలేదు. నేను సిగ్గుపడుతున్న కొలదీ ఆయన నాతో మాట్లాడడం మొదలు పెట్టేడు. భోజనానంతరం చాలాసేపు అనిల్ బాబు ప్రక్కనే కూర్చున్నాను. ఆ రాత్రి పన్నెండింటి వరకూ ఆయనతో బాతాఖానీకొట్టే మహాద్భాగ్యం నాకు కలిగింది. ఆయన ఢిల్లీలో పెద్ద వర్తకుడు. వ్యాపారమూ, అందులోని లోతుపాతులు, ప్రభుత్వ విధానాలకూ, వర్తకపు రీతులకూ గల సంబంధమూ ఆయన నాకు చక్కగా తెలియజెప్పేడు.

అది విన్నాక వర్తకమూ ఒక మహాశాస్త్రమే అనిపించింది నాకు. పిమ్మట పంచవర్ష ప్రణాళికలూ, లోక్ సభలోని చర్చలూ అవీ గురించి ప్రసంగించుకున్నాం. ఆయనకి అనేక విషయాలు తెలుసు. ఏ విషయమైనా క్షుణ్ణంగా విపులీకరించగల వాఖ్యాత. రూపానికి రూపం, ధనానికి ధనం పుష్కలంగా వున్నాయేమో ఆయన జీవితం నందనవనం గాక ఏమవుతుంది? వాటన్నిటినీ మించిన మహత్తర సంపద ఇంకొకటి ఆయన సొమ్ము. నా ఇరవయ్యేళ్ళ జీవితంలో—ఇన్ని దేశాలు తిరిగినా, నే నంతటి రూపవతిని చూడలేదంటే అతిశయోక్తి కాదు. అనిల్ బాబు అప్పుడు నా మాట అడిగేరు. నేనూ శ్రీనగర్ వస్తున్నానంటే ఆనందించేరు. "రిటర్న్ టిక్కెట్టు కొన్నావు గాని లేకుంటే పఠాన్ కోట నుంచి మాతో విమానంలో వద్దువు గదా" అన్నారు. "పోనీలెండి, శ్రీనగర్ లోనే కలుసుకుందాం" అని దాటేశాను. నేనా రాత్రి పై బెర్తుమీద పడివున్నా నన్న మాటేగాని, విశ్రమిస్తున్న ఆవిడముఖంలోని కళాకాంతులకు ముగ్ధుడనై దొంగచాటున తొంగిచూస్తూనే గడిపేను.

మరునాడు పఠాన్ కోటలో ఎవరిదారి వారిదయింది. అనిల్ బాబు విడిపోతూ ఢిల్లీలోనితన అడ్రెస్ కార్డు నాకిచ్చేరు. ఆవిడ ఆనాడు నాకు పెట్టిన 'నమస్తే' ఈనాటికీ మరపు రాదు. ఇంతకీ ఆశ్చర్యకరమైన విషయమేమంటే మళ్లీ నేనూ అనిల్ బాబు సంసారం శ్రీనగర్ లో హౌస్ బోటులో తటస్థపడ్డాం. అలా జరగడం ఋణానుబంధమనే చెప్పాలి. లేకుంటే శ్రీనగర్ లో ఎన్ని బోట్లు లేవు? పోర్టరు నన్ను అక్కడికే తీసుకు వెళ్లాలా? ఆబోటు పేరు 'నసీబ్'. దానియజమాని అయ్యూబ్ ఖాన్ కనుబొమ్మలు నెరసిన వృద్ధుడు. జీవితంలోని ఒడుదుడుకుల కన్నో బోల్తాలు కొట్టివేచిన వాడని నుదుటిమీది ముడతలే చాటుతున్నాయి. అతడు నన్నాహ్వానించి గది చూపించేడు. ఆబోటులో మొత్తం ఆరు గదులున్నాయి. అయిదింటిని అనిల్ బాబు సంసారం తీసుకున్నారు. అనిల్ బాబు నాగొంతు వినబడగానే బయటకువచ్చి "భాయీసాబ్" అని చేయికలిపి, "కల్యాణీ" అని కేకపెట్టేరు. ఆవిడ కూడావచ్చి "నమస్తే" అన్నది. ఇంతలో పిల్లలుముగ్గురూ వచ్చి "అంకుల్, అంకుల్" అని నన్ను చుట్టేసేరు. వాళ్లని పనిమనిషి విడలించి తీసుకుపోయింది. రెండో ఆలోచన లేకుండా నేనాగదిలో వుండిపోయాను.

మరునాటి నుంచీ నేను శ్రీనగర్ పరిసరాలన్నీ తిరగడం మొదలుపెట్టేను. డాల్ లేక్, మానసబాల్ లేక్, శంకరాచార్య కొండ, జీలంనది, చష్మాషాహి, నిషాద్ బాగ్, షాలిమార్ బాగ్ చూసినవే చూడడం కాళ్లరిగేలా తిరగడం. ఎంతవెదకినా నేనూహించుకున్న అందమంతా నాకు హౌస్ బోట్ 'నసీబ్' లోనే వుందా అనిపించింది. దివారాత్రాలు అనిల్ బాబు దంపతుల సాన్నిధ్యంలో గడపాలని వుంది కాని, వాళ్లిద్దరూ ఎప్పుడో కాని బోటులో వుండరు. ఉదయమే 'ఆయా' పిల్లల్ని బయటికి తీసుకుపోతుంది. ఆటుపిమ్మట భార్యాభర్తలు తమదారిని తాముపోతారు. ఒకొక్కప్పుడు జీలంనది గట్టున గుర్రాలమీద షికారుచేస్తుంటారు. ఇంకోసారి ఇద్దరూ గేలాలు పట్టుకు చేపలు పడుతుంటారు. మరోమాటు షికారులో పడుకుని రంభా నలకూబరుల్లాగ విహరిస్తుంటారు. నేను ప్రక్కవాటున తరచు వీళ్ళని పరికిస్తూనే వుంటాను. ఏ వేషం వేసుకొన్నా ఆవిడ చూడ ముచ్చట

గానే వుంటుంది. ఏ బట్ట అయినా సరే ఆవిడ వొంటిమీద రాణిస్తుంది.

ఒకరోజు సాయంత్రం నేను నాలుగింటికే ఇంటికి వచ్చేసేను. ఆవిడ బోటు టాపు మీద కుర్చీలో కూర్చుని పొడుగాటి గేలం నీటిమీద వూపుతూ వినోదిస్తోంది. నన్ను చూసి చిరునవ్వుతో "ఈ వేళ పెందలాడే వచ్చేసేరే" అన్నది.

"అవును. అనిల్ బాబు లేరా" అన్నాను.

"లేరు. వొంట్లో బాగాలేక డాక్టరువద్దకు వెళ్ళేరు" అన్నది. ఇంతలో ఆవిడ గేలానికో చేప తగుల్కుంది. ఆవిడ దాన్ని పైకి తీసి, విలవిలలాడుతూంటే నవ్వుతూ, దానికి ఊపిరాడక చావ సిద్ధమైనప్పుడు నీటిలోకి విసిరేసింది. ఆవిడ ఇలా రెండుసార్లు చేసేక, ఓపిక సహించలేక అన్నాను—

"కల్యాణీదేవీ! ఇదేం న్యాయం, దాన్ని చావనియ్యరు, బ్రతకనియ్యరు?—


ఆమె పకపకలాడుతూ, "అదే నాకు సరదా. నిజానికి నాకు దీన్ని తినాలని కాదు గేలం వేస్తే, మేం మత్స్య మాంసాలు తినం కూడాను. దీన్ని చావు పర్యంతమూ తీసుకువచ్చి, జీవన్ప్రదానం చెయ్యడంకన్నా, పాపం, ఈ జీవికి నేను చెయ్యగల మేలేమిటి? ఆఖరికి మన బ్రతుకూ యింతేగదా దేవుని చేతిలో?"—అంది. నిజానికి ఆవిడ కళ్లు నా గుండెని గేలం వేసి లాగుతున్నట్లు అనిపించింది.

మరునాటి ఉదయం అనిల్ బాబు నన్ను పిలిచి "ఒక చిన్నపని చెయ్యాలి. అభ్యంతరం లేదుగదా" అన్నాడు. ఆశ్చర్యపడుతూ, "తప్పకుండా చేస్తాను" అన్నాను. ఆయన సాదరంగా యిలా అన్నాడు. "ఈ వేళ నా వొంట్లో బాగాలేదు. డాక్టరు బయటకు కదలవద్దన్నాడు. మీరు కాస్త నేపల్లాగ దీదీతో (సోదరి) షికారుకు వెళ్ళి రావాలి"—నా మూలాన ఆమె దినచర్యకి భంగం కలగడం నా కిష్టం లేదు"—

"సరే, అల్లాగే వెడతాను" అని వొప్పుకున్నాను.

కల్యాణీదేవి ఆ ఉదయం నారింజరంగు చీర కట్టుకుంది. అదేరంగు సిల్కు జాకెటు. దాని చేతులనిండా ఎంబ్రాయిడరీతో అందంగా కనబడుతోంది. కళ్లనిండా కాజల్ గోళ్ళకి రంగు, చేతులకు అగుజగుల బంగారపు గాజులు. నిజంగా ఆమె అలంకరణ చూచి చాలా ఆశ్చర్యపడ్డాను. పరాయివానితో షికారుకు బయలుదేరడం, ఇంతటి వేషధారణ నాలో సందేహాంకురాలను నాటుతున్నాయి. మేము మెల్లగా డాల్ సరస్తీరాన నడుస్తున్నాం. ఆమె మధ్య మధ్యన ఆగి ఆ నీళ్ళలోకి తొంగి చూస్తోంది. నీటిలో ప్రతిబింబిస్తూన్న కొండశిఖరాలు ఆమెను ఆకర్షించివుంటాయి. ఒకప్రక్కన ఉన్నతమైన పర్వతాగ్రాలు, ఇంకొకప్రక్క అగాధమైన సరోవరం. నా మనస్సు ఎటువెడుతోందో నాకే తెలియదు. ఉన్నట్లుండి కల్యాణీదేవి ఆ చెరువుగట్టున కూలబడింది. ఆ ఖరీదైన దుస్తులకు లెక్కచెయ్యకుండా, ఆ గడ్డిలో, మట్టిలో అలాగే చతికిలబడింది. చీరని మోకాళ్ళదాకా ఎగదీసుకుని, కాళ్లు నీళ్ళలోకి వ్రేలాడేసింది. ఇదంతా గమనిస్తూన్న నా ఆశ్చర్యాన్ని గుర్తించి, "ఇదే నాకు సరదా. ఈ నాచు వాసనంటే నాకెంతో యిష్టం." అంటూ కాళ్లు ఆడించడం మొదలుపెట్టింది. నీటిలో లేచిన అలలకు తామరాకులు పడగలు విప్పిన పాముల్లాగ ఆడుతున్నాయి. గట్టున వున్న కప్పపిల్లలు భయపడి నీటిలోకి గంతుతున్నాయి. సమీపంలో ఆడుకుంటూన్న బాతుల గుంపు 'క్వేక్, క్వేక్' అని అరుస్తూ దూరంగా ఎగిరిపోయింది. కల్యాణీదేవి కుడికాలి బొటనవ్రేలితో ఒక పద్మాన్ని పైకెత్తి "చూడండి - దీనికెంత గర్వమో" అంది. ఆమె పాదం నీటిలో నాని పద్మపత్రాల కన్న తెల్లగా, అందంగా కనిపించింది నాకు.

"ఏది పద్మమో, ఏది పాదమో తెలియడం లేదు," అన్నాను. ఆమె చటుక్కున నా కేసి తిరిగి, "మీరు కవులు కూడానా?" అంది అక్కడనుంచి తిన్నగా మేం నిషాద్ బాగ్ కు వెళ్లేం. అక్కడే కల్యాణీదేవి చాలా సీరియస్ గా ఏదో పారేసుకున్నట్లు కనిపించింది. పువ్వులతోట



కాశ్మీర సరోవరాల్లో నౌకా గృహాలు.

చేతులు వేస్తూ పై అంతస్తుదాకా నడిచింది. అక్కడనుంచి నీటి జల్లులవైపు తిరిగి డాల్ సరస్సుని పరికిస్తోంది. జల్లుల కిటూ అటూ వున్న రంగులపూలు ఆమెను వశపరచుకున్నాయి. దీర్ఘంగా ఊపిరి పీలుస్తూ ఆమె యిలా అన్నది: "నిషాద్ అంటే సుఖానుభవం - అనుభవించడమనేది అందరికీ చేత కాదు"—

"ఇది మొగల్ చక్రవర్తుల సొమ్ము" అన్నాను.

"పొరబడుతున్నారు. మొగల్ రాణుల సొత్తనండి. నూర్జహాన్ అంతటి త్రిలోకసుందరి కాకపోతే జహంగీర్ ఇందులో విహరించేవాడా?" అంటూ ఆమె ఆవేశంతో చెప్పింది. అప్పటికి మధ్యాహ్నమయింది. సూర్యుడు నడినెత్తిమీదికి వచ్చేడు. కల్యాణీదేవికి టైం చూపించేను. ఆవిడ తొందరగా 'వెళదాం, వెడదాం' అంటూ బయలుదేరింది. గుమ్మంవద్ద కాపలావాడొక ఎర్రటి గులాబీ తెచ్చియిచ్చేడు. ఆవిడతలలో పెట్టుకోబోతూండగా ఆ పువ్వు రెండుసార్లు జారి చీరకొంగులో చిక్కుకుంది. మూడోసారి "సహాయం చేస్తారా" అన్నట్లు నాకేసి చూసింది. నేను తీసుకుని ఆ కుసుమాన్ని ఆమె సిగలో ముడిచేను.

ఆ మధ్యాహ్నం భోజనంచేసి నా గదిలో ఒంటరిగా పడుకున్నాను. నిద్ర పట్టలేదుగాని, పగటికలలు కంటున్నాను. కల్యాణీదేవి నాలో ఖాండవదహనం కలిగిస్తోంది. ఆమె చూపులు అంత వాడిగా ఎందుకుంటాయి! అవిగాని మన్మథుని వాడితూపులు కావుగదా! ఎంతమాట! అంత అందమైన, ధనికుడైన భర్త వుండగా......ఆమె వయసేమి, నా వయసేమి? నాది యౌవనావిర్భావం—ఆమెది పూర్ణ యౌవనం. ఆమెకు ముగ్గురు పిలలు. అయినా ఆమె సిగలో నన్ను పువ్వు పెట్టమన్న సమయం నా మెదడులో స్థలం లేకుండా ఆక్రమించింది.

నాలుగింటికే కల్యాణీదేవి తలుపు తట్టి "తయార్?" అంది. "తయార్" అని లేచేను తడబడుతూన్న కాళ్లతో. ఆమె ఆ సాయంత్రం నేను వర్ణించలేనంత అందంగా తయారయింది. ఎర్రటి జార్జెట్ చీర, ఎర్రటి బ్లౌజు, ఎర్రని పట్టు చెడావులు, ఎర్రని చేతి సంచీ, మెడలో కెంపులహారం, కెంపుల దుద్దులు, తలలో ఎర్ర గులాబీ, ఆఖరికి వాచీ స్ట్రాపు కూడా ఎరుపే—ఆ పైన "ఈ సాయంత్రము కుంకుమ తోటలకు వెళ్ళాలి" అన్నది. మంత్రముగ్ధునిలా అనుసరించేను.

ఆ సాయంత్రం కుంకుమ తోటల వద్ద జనం బాగావున్నారు. అందులో చాలామంది జంటలే. చాలామంది మా యిద్దరినీ చూసి 'జంట' అనే అనుకుని వుంటారు. నిజానికి ఓ సర్దార్ జీ, ఆయనభార్యా చెట్టాపట్టాలు వేసుకుని మాకేసి తీక్షణంగా చూస్తూ చాలాసేపు దగ్గరలో నిలబడివున్నారు. మేం కదలకుండా ఒక తోటగట్టున కూర్చున్నాం. కల్యాణీదేవి రెప్ప వేయని కళ్లతో కుసుమిస్తూన్న మొక్కల చివుళ్లను చూస్తోంది. నేనామెకు ఎడమ ప్రక్కనవున్నాను. నా చూపులు ప్రకృతిలోని రక్తవర్ణానికి తాళలేకున్నాయి. అస్తమిస్తూన్న సూర్యుడుకూడ కొండల చాటునుంచి అరుణ కిరణాలనే వెదజల్లుతున్నాడు. వాటికి ఎదుటనున్న శిఖరాలు, వాటి అంచునవున్న మంచు ఎర్రగా [illegible]. కల్యాణీదే[illegible] [illegible]డ[illegible]లేదు. ఆ కుంకుమపూవుల తావి ఆమె పరవశత్వం చెందుతూంది. ఆమె వొంటిమీదనుంచి వచ్చే సువాసనలు నన్ను వశీకరణం చేస్తున్నాయి. సూర్యుడు అస్తమిస్తూన్న క్షణక్షణానికీ కుంకుమపూవులు రంగు మార్చుకుంటూన్నాయి. ఎరుపు, నీలి, ఊదా...తోటతోటకూ రంగు మార్పు! కల్యాణీదేవి నిమీలిత నేత్రద్వయం వాటివైపే లగ్నమైవుంది. నా చూపులు నిలకడలేక కలయ తిరుగుతున్నాయి. చిరుచీకటి పడుతోంది. కుంకుమ పూవులు సంజదీపాల్లాగ కాంతులు వెదజల్లుతున్నాయి. ఆదీపాలు ఆమె చెక్కిలిలో ప్రతిబింబిస్తున్నాయి. నా దృష్టి ఎంత యత్నించినా ఆమె చెక్కిలిమీద నుంచి మరలటం లేదు. ఆ నునుపైన కాంతి కలభాన్ని లాక్కునే జ్యోతిలా నన్నాకర్షిస్తోంది. ఆ క్షణాన నాలో రక్తప్రసారం ఆగిపోయి వుంటుంది. నా మెదడు మంచులా గడ్డకట్టుకుని వుంటుంది. నాకు తెలియకుండానే నా పెదవులు ఏమి చేసేయో, - ఆమె ఎలక్ట్రిక్ షాక్ తగిలినట్లు ప్రక్కకు అదిరిపడడం జరిగింది. ఆమె తేరుకుని నాకేసి క్రూరంగా, దీర్ఘంగా, జాలిగా చూసింది. ఆ కళ్లల్లోంచి నీరు ఏకధారగా కారుతోంది. నా తప్పు నాకు తెలిసింది. నాలో కొంచెంత భయం కలిగింది. ఒక్కసారి ఆమె పాదాలమీద వాలబోయాను. ఆమె తటాలున లేచి నిలబడింది. ఈసడింపుగా, సన్నగా ఒక నవ్వు విసిరి, రోడ్డువైపుకు నడచిపోతూంది. నేనూ ఆమెను అనుసరించేను మౌనంగా. ఆమె టాంగాలో కూర్చుని "హౌస్ బోట్ నసీబ్" అంది. నేనూ ఎక్కి ముందుకూర్చున్నాను. బోటు సమీపించగానే టాంగావానికి డబ్బు లిద్దా

ఓం తత్ సత్

కే. టి. కృష్ణమూర్తి ఆచ్చారిగారి



# "మేల్‌మాయిల్ మందు"

ప్రపంచములో ప్రఖ్యాతిగాంచిన మేహ, కుష్టురోగ నివారిణి
భయంకరమైన మేహవ్యాధివల్ల కష్టపడు వారలకు పునర్జన్మమిచ్చు
అద్భుత సంజీవి మేహరోగ నివారణ మాత్రె, లేహ్యము.

వల్లమేహ, ఎఱ్ఱమేహ, సెగలు, మేహరణములు, తిమ్మర్లు, మతిమాంద్యము, కుష్ఠములు, పిత్తకారికము, మూత్రకవ్యాధులు, వాతము, గుల్మము, తెలుపు, ఉష్ణం. గ్రంధి, కాళ్లచేతుల మంటలు, రక్తబలహీనం, గజ్జి, దురద, వీర్యనష్టం, మూలవ్యాధి, మలబద్ధకము మొదలైన అన్ని విధముల దుర్భర వ్యాధులను అతి సులభముగా పోగొట్టును.

40 రోజులు (1 మండలము) మాత్రె. లేహ్యము 6-0-0 తపాల్ ఖర్చు వేరు వివరములకు కేటలాగులో చూడవచ్చును.

K. T. కృష్ణమూర్తి ఆచ్చారి & సన్సు, 5/22, మేల్‌మాయిల్ పోస్టు (N. A. Dt.)

## సందేశం; సందేహం

రెండో ప్రపంచ యుద్ధం ప్రారంభం కాగానే, బ్రిటిష్ సేనాధికారుల నుంచి, ఆఫ్రికాలో మారుమూల ఉన్న ఒక సైనికోద్యోగికి ఒక ఉత్తర్వు అందింది. యుద్ధం మొదలైంది కాబట్టి శత్రు దేశాల వాళ్లని వెంటనే అరెస్టు చేయవలసిందని ఆ ఉత్తర్వులో ఉంది.

కొన్నాళ్లకి ఆ స్థావరంలో అధికారి ప్రధాన కార్యాలయానికి జవాబు వ్రాశాడు:

"ఉత్తర్వు ప్రకారం ఏడుగురు జర్మన్లను, ముగ్గురు బెల్జియన్లను, ఇద్దరు ఫ్రెంచివాళ్లని, ఒక అమెరికన్‌ను అరెస్టు చేశాము. మనం ఏ దేశంవారితో యుద్ధం చేస్తున్నామో వెంటనే తెలుపవలెను"

మనుకున్న నాకన్న ముందుగా రూపాయి నోటు విసిరేసి ధర్మ గదిలోకి దూసుకుపోయి వది

నా గదిలోకి వెళ్లి తలుపులు గట్టిగా బిగించుకున్నాను. ఎక్కడ అనిల్ బాబు వచ్చి బయటకు లాగుతాడోనని భయంగా వుంది. ప్రపంచంలోని ఏ శక్తి కైనా సరే సిద్ధమయ్యేను. కాని, అలాంటిదేదీ జరగలేదు. మామూలుగా అయ్యూబ్ ఖాన్ భోజనం యిచ్చి వెళ్లిపోయేడు. మళ్లీ నా ద్యాస నాడు గతించిన దినచర్య పునఃస్మరణ చేసుకున్నాను. ఇంత చెత్తగా ప్రవర్తించిన నామీద నాకే కోపం కలిగింది. అనిల్ బాబు సంసారంలో ఒకణ్ణి కాగోరిన నేను ఆఖరికి అనిల్ బాబు నేలయిపోవాలని యత్నించేను ఎంత ద్రోహం?

మరునాటి ఉదయం అయ్యూబ్ ఖాన్ తలుపు కొట్టేదాకా మెలకువరాలేదు. అప్పటికి బారెడు ప్రొద్దెక్కింది.

"సాహెబ్! ఏమంత గాఢంగా నిద్రపోయేరు? ఆ బాబు వెళ్లిపోయే ముందు ఎన్ని సారులు పిలిచినా, తలుపు తీయలేద" న్నాడు.

"ఏ బాబు?" అన్నాను ఆత్రంతో

అనిల్ బాబూ, సంసారం ఢిల్లీకి వెళ్లిపోయారట. ఆ క్షణానికి నా మనస్సు కొంత కుదుటపడ్డా, వాళ్లు నా మూలాన్నే వెళ్లిపోయేరని విచారించేను. దానికి సాయం, ఆ వుదయం నేను తలుపు తీయక పోవడం వాళ్ళని మరీ కలతపరచి వుంటుంది. ఎంత యోచించినా ఇంక ఢిల్లీ వెళ్లి క్షమాపణ చెప్పుకోవడం కన్నా గత్యంతరం కనిపించలేదు.

పదిరోజులు గడిచేక ఢిల్లీకి బయలుదేరాను. రెండు కన్న ముందుగానే నా మనస్సు ఢిల్లీ చేరకుంది. ఆఖరికి రైలూ నా శరీరాన్ని చేరవేసింది. స్టేషనులో సామాను విడిచి, తిన్నగా అనిల్ బాబు కోసం వెదక సాగించేను. ఆయన యిచ్చిన ఎడ్రసు కొద్దివల్ల నా కొట్టే శ్రమ కలుగలేదు. కాని, నేను చేరుకున్నది ఆయన దుకాణం. ఇలు అక్కడికో మైలున్నదట. అనిల్ బాబు నన్ను చిరునవ్వుతో కూర్చోపెట్టటి తెప్పించేరు. వద్దంటుంటే లడ్డూలూ, సమోసాలూ తినిపించేరు.

"మేం వచ్చేసేక ఇంకేం మానేశ" న్నారు.

"విశేషమేం లేదుగాని, మీరంతా అకస్మాత్తుగా వెళ్లిపోవడం నాకేం బాగాలేదు" అన్నాను.

"ఏం చెయ్యమన్నావు బాబూ! శ్రీనగర్‌లో గడిపిన ఆఖరు రాత్రి మా ఆవిడకు మతి చలించినట్టు భయపడ్డాను. ఆ రాత్రి నూతి కొళ్ళె బుగ్గలమీద వాతలు పెట్టుకుంది. ఇది మతిస్థిరం వున్నవాళ్ళు చేసే పనేనా?" అన్నారు అనిల్ బాబు. మిన్ను విరిగి నా నెత్తిమీద పడినట్లు, నా కాళ్ళక్రింది భూమిగడ్డ ఎవరో పీక్కుపోతున్నట్లు బాధపడ్డాను.

"నాదిదీ ఇప్పుడు బాగున్నది కదా?" అన్నాను.

"బాగానే వుంది. చూద్దువుగాని రా" అన్నారాయన. ఎందుకో నాకు వెళ్ళడానికి ధైర్యం చాలలేదు.

"సాయంత్రం వస్తాను. ఇప్పుడు వేరే పనులున్నాయి" అని దాటేసేను. నేను వస్తూంటే, వెనక్కి పిలిచి, ఆయన ఇంటి ఎడ్రెసు రాసి యిచ్చేరు. నేను తిన్నగా స్టేషనుకి వెళ్లి కూర్చుండిపోయేను.

ఆ సాయంత్రం కళ్యాణి దీదిని చూడాలని లేచాను. కాని, నాలుగడుగులు వేసి, మరి నడవలేక పోయేను. మళ్లీ నా మొహం చూపించి, పిరికలను రెకెత్తించడం యిష్టం లేక ఆగిపోయాను. ఇంక నేను వెళ్లి చేసేదేమిటి? క్షమాపణ కోసం నా క్షమాపణలూ, కన్నంపారక పట్టుబడ్డ గజదొంగ చెప్పే క్షమాపణలూ అర్థం కాకపోయే అందుకే మానేసేను. నాటికీ, నేటికీ నేను వెళ్లలేదు. అనిల్ బాబు, కళ్యాణి దీదీల స్నేహ సౌహార్ద్రాలను నేను శాశ్వతంగా కోల్పోయాను. అయితే నేంగాక? ఆపాటి కళ్యాణి సోదరి నాకీ లోకంలో నాటినుంచీ వెంగాది, లక్షలాది అక్కయ్యలను ప్రసాదించింది.

★


బొల్లి
మహాపాడ సమస్త చర్మవ్యాధులకు అమోఘ చికిత్స
క్యాటలాగు సెలవు వుచితం
జి.వి.రెడ్డి&కో
భాస్కరాశ్రమము
గోపాలపురం
తూర్పుగోదావరిజిల్లా

కలవరపడు స్త్రీలకు



"కుమారి" (మాత్రలు) సరువకండి మీ ఆరోగ్యం రక్షించును చింతఅనవసరం
వెల (సాదా) రు 3/-
(స్పెషల్) 5/-
(ఎక్స్ట్రా స్పెషల్) 8/
పోస్టేజి ప్యాకింగ్ ప్రత్యేకం
Mrs P Devee, F D S (AP) Calcutta 40
స్టాకిస్టు Indo Medical supplies
No 3 Pauliappan st, Seven wells
Madras 1

అధైర్య పడవద్దు
శాస్త్రీయమైన, నిజమైన SEX—ADVICE పొందవచ్చును. మీకు ఉండుకొన్న లక్షణములు వ్రాయుమూ, యింకా వివరాలకు కవరు పంపేది
డాక్టరు రత్నంసన్స్, (Estd 1904)
మలకపేట బిల్డింగ్స్- హైదరాబాద్-2.
(దక్కన్)

నారసింహ లేహ్యాము




బంగారంతో చేరినది. మేహము వికారం, విస్ఫోటకము వగైరా హరించి బలము రక్తవృద్ధి కల్గించును 20తు డబ్బీ రు. 3-4-0 పోస్టేజి అ 1-1-0
పి వి ఏ అండ్ కో, (ఆయుర్వేద సమాజం)
పెదిదేవి (పోస్టు) — నెల్లూరు జిల్లా